12
గురువారం,
24.10.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్



## బాలీవుడ్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్ ?

బాలీవుడ్ నటి కరీనా కపూర్ తెలుగువాళ్లమైన మనకు కూడా బాగా సుపరిచితురాలు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఆమె బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఈ క్రమంలో ఎంతో మంది స్టార్ హీరోలతో ఆమె నటించి మెప్పించింది. ఎన్నో వైవిధ్యమైన లేడీ ఓరియేంటెడ్ పాత్రలతో బాక్సాఫీస్ ని షేక్ చేసిన ఘతన ఆమెకి మాత్రమే సొంతం. ఇక సామాజిక కార్యక్రమాల్లోనూ కరీనా ఎంతో యాక్టివ్ గా ఉంటారనే సంగతి తెలిసినదే. ఎన్నో జాతీయ ప్రచార కార్యక్రమాలకు ఆమె మద్దతుగా నిలిచారు కూడా. కొన్నాళ్ల క్రితం యూనిసేఫ్ ఇండియా నేషనల్ అంబాసిడర్‌గా కరీనా కపూర్ నియామకం అయ్యారు కూడా. ఈ నేపథ్యంలోనే కరీనా ఇటీవల కోల్‌కతా వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటనపై స్పందిస్తూ... లింగ సమానత్వం గురించి మాట్లాడుకొచ్చింది. తాజాగా ఓ మీడియా సమ్మిట్‌లో పాలుపంచుకున్న ఆమె, పిల్లలకు చిన్నప్పటి నుంచే లింగ సమానత్వం మరియు మహిళలను గౌరవించడం వంటి విలువలను మొదట తల్లే నేర్పించాలని సూచించింది. లింగ సమానత్వం గురించి పిల్లలకు 4-5 ఏళ్ల వయస్సు నుంచే తల్లులు మాట్లాడడం వలన పెద్దయ్యాక పురుషులు మహిళల పట్ల గౌరవాన్ని కలిగి ఉంటారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె, నా కొడుకులు తైమూర్ (7) జహంగీర్ (3)కు కూడా ఆడపిల్లలను గౌరవించడం గురించి తరచూ చెబుతుంటాను.. అని చెప్పుకు రావడం విశేషం



## 'కంగువ' లాంటి చిత్రం ఎవరూ చూసుండరు..

పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న 'కంగువ' చిత్రం సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 14న ఈ సినిమా విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అండ్ సూర్య టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా సూర్య ఈ చిత్రం గురించి మాట్లాడారు. 'ఉత్తమమైన సినిమాలకు అందించేందుకు ఎప్పుడూ గజినీ, సింగం, 24, జై భీమ్ లాంటి సినిమాలు చేసే ప్రేరణతో మాకు మేం ముందుకెళ్తుంటాం. కంగువ లాంటి సినిమాను మనలో ఎవరూ చూడలేదు. '300', 'బ్రేవ్ హార్ట్' సినిమాలు చూసి అద్భుతంగా ఉన్నాయంటాం. భారతీయ సినిమాలెందుకు అలా ఉండకూడదు. నా దర్శకుడు శివ విజువల్స్ విషయంలో చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాడు. 170 రోజులు షూట్ చేశాం. కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన సినిమా కంగువ' అన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తోంది దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.



## మోస్ట్ పాపులర్ హీరోగా విజయ్..

ఆర్మాక్స్ మీడియా సంస్థ సినీస్టార్స్‌కు సంబంధించిన ర్యాంకులను ప్రకటిస్తుంది. హీరో, హీరోయిన్ల క్రేజ్‌ను ఆధారంగా ప్రతినెలా మోస్ట్ పాపులర్ స్టార్స్ పేరిట టాప్ టెన్ జాబితాను విడుదల చేస్తుంది. తాజాగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆ జాబితాను విడుదల చేసింది. మోస్ట్ పాపులర్ మేల్‌స్టార్స్‌లో విజయ్ మొదటిస్థానంలో నిలవగా, రెబల్‌స్టార్ ప్రభాస్, షారూఖ్‌ఖాన్ 2, 3 స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత అజిత్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, అక్షయ్ కుమార్, రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మొదటిస్థానంలో నిలిచిన విజయ్ ఇటీవల 'ది గోట్' మూవీతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. మోస్ట్ పాపులర్ ఫీమేల్ స్టార్స్ జాబితాలో సమంత టాప్‌లో నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో బాలీవుడ్ భామలు ఆలియాభట్, దీపికా పదుకొణె నిలిచారు. ఆ తర్వాత వరుసగా నయనతార, త్రిష, శ్రద్ధాకపూర్, కాజల్ అగర్వాల్, సాయిపల్లవి, రష్మిక మందన్నా, పదోస్థానంలో గేమ్‌ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ నిలిచారు. సమంత ప్రస్తుతం 'సిటాడెల్ హన్నీ బన్నీ' ఇండియన్ వర్షన్‌లో కనిపించారు. ఇటీవల ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. రెండోస్థానంలో నిలిచిన ఆలియాభట్ ఇటీవలే 'జిగ్రా' మూవీతో ప్రేక్షకులను పలకరించారు. మూడోస్థానంలో నిలిచిన దీపికా పదుకొణే 'కల్కి' సినిమాతో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే.



## అక్కినేని వారింట పెళ్లి సంబరాలు..

రెండు నెలల క్రితం నాగ చైతన్య తో శోభిత నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే అయితే ప్రస్తుతం అక్కినేని వారింట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి.. ఇది ఇలా ఉంటే నిశ్చితార్థం అయిన తర్వాత మళ్ళీ ఇద్దరూ కలిసి కనిపించలేదు.అయితే ఇన్ని రోజుల తరువాత ఈ జోడీ సోషల్ మీడియా లో ట్రెండింగ్ అవుతున్నారు. దానికి కారణం వాళ్ల పెళ్లి పనులు మొదలవ్వడమే. చైతూ శోభిత పెళ్లిపై ముచ్చట్లు చూద్దాం పదండి..అక్కినేని వారింట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. రెండు నెలల కిందే నటి శోభితా ధూళిపాళ తో నిశ్చితార్థం చేసుకున్నారు నాగ చైతన్య. అయితే ఆ తర్వాత మళ్ళీ ఇద్దరూ కలిసి కనిపించలేదు. ఇన్నాళ్ళ తర్వాత ఈ జోడీ ట్రెండింగ్ అవుతున్నారు. దానికి కారణం వాళ్ల పెళ్లి పనులు మొదలవ్వడమే. చైతూ శోభిత పెళ్లిపై ముచ్చట్లు చూద్దాం పదండి.. సమంతతో విడాకుల తర్వాత కెరీర్‌లో బిజీ అయిపోయారు నాగ చైతన్య. వరస లు చేస్తూ అస్సలు గ్యాప్ ఇవ్వలేదు. ఈ మధ్యలోనే శోభిత ధూళిపాళతో చైతూ ప్రేమలో ఉన్నారనే వినిపించాయి. వాటిని కన్ఫర్మ్ చేస్తూ ఆగస్ట్ 8న ఈ జంట నిశ్చితార్థం చేసుకున్నారు. తాజాగా పెళ్లి పనులు కూడా మొదలైపోయాయి. వీటికి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వైజాగ్‌లోని శోభిత ధూళిపాళ ఇంట్లో పెళ్లి పనులు మొదలయ్యాయి.సంప్రదాయ దుస్తుల్లో శోభిత ఫోటోస్ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ ఇద్దరి పెళ్లిపై కొన్ని అప్‌డేట్స్ వస్తున్నాయి.